# పగిలిన గడియారం



అస్వతంత్ర భారతదేశం స్వతంత్ర భారత్‌గా మారడానికి ఎన్నో ఏళ్ళు పట్టింది. కాని సావిత్రి సావిత్రమ్మగా మారడానికి పక్షం రోజులు మాత్రమే సరిపోయాయి. పదో తరగతి చదువుతున్న సావిత్రికి అకస్మాత్తుగా పెళ్ళి అన్నారు. మొదట దిగులనిపించినా పెళ్ళికొడుకు రాఘవరావు చాలా ధనంతుడవడం మూలాన అతను ఆ గ్రామానికి మకుటం లేని మహారాజని తెలియడంతో మనసుకు సర్ది చెప్పుకుంది. దిగులు పడవలసిందల్లా ఇది రాఘవరావుకు రెండవ పెళ్ళి కావడమే.

## మలసాని జయచంద్రారెడ్డి

ఉవ్వెత్తున లేస్తున్నాయి. ప్రకృతి నిశ్శబ్దంగా వుంది. టేబుల్ క్లాక్ ధ్వని మాత్రం లయబద్ధంగా విని పిస్తూంది. ఆటు తిరిగిన సావిత్రికి ముచ్చటైన గడియారం రేడియం డయలుతో మెరిసిపోతూ కనిపించింది. ఆమె పెదవుల మీద సరసమైన హాస్యరేఖ మెరిసి మాయమైంది.

ఆ గడియారాన్ని చూసినప్పుడల్లా సావిత్రి మన సులో ఒక వింత ఆత్మీయతాభావం మెదులు తుంది. దానిక్కారణం ఆ ఇంట్లోకి వారిద్దరూ ఒకేసారి ప్రవేశించడం. ఇద్దరివీ యాంత్రిక జీవితాలే. సక్రమంగా కాలాన్ని తెలియజేయడం గడియారం పని అయితే, రాఘవరావు ఇంటి బాధ్యతలు సరిగా నెరవేర్చడం సావిత్రి పని. గడియారం పనిచేయడానికి 'కీ' ఎట్లా అవసరమో ఇంటి బాధ్య తలు నెరవేర్చడానికి సావిత్రికి 'ఆహారం' అంతే అవసరం.

***

పశువుల సావిట్లో ఎవరో దగ్గినట్లయింది. బహుశా రాముడు కావచ్చు. సావిత్రి ఆలోచలు వాడివైపు మళ్ళాయి. పాతికేళ్ళ ప్రాయంలో వున్న రాముడుకొద్దిగా నలుపైనా మంచి శారీరక సౌష్ట వంతో వున్నాడు. రాఘవరావుకు నమ్మినబంటు. కానీ వాడి ప్రవర్తన సావిత్రికి అనుమానాస్ప



దంగానే వుంటుంది. వాడి చూపులలోని ఆకలి ఒకటి రెండుసార్లు ఆమె మనసును చలింపజేసింది. అందుకే వాడిని తప్పకు తిరుగుతుంటుంది.

"నేను పండుకుంటా గానీ, ఎద్దులకు చిట్టు పెట్టడం మరచిపోయేవ్" చిన్న జీతగాణ్ణి హెచ్చ రించే రాముడి గొంతు వినిపిస్తూంది. పడమటింటి వైపు నడిచిన వాడి పాదాల చప్పుడూ వినిపిస్తోంది.

సావిత్రి ఆలోచిస్తోంది. యౌవనం ప్రవేశించిన కొత్త రోజుల్లో ఆమె కన్న కలలు ఎగతాళిగా నవ్వుతున్నట్లున్నాయి. తల్లిదండ్రుల మీద, భర్త మీద, ప్రపంచమంతటి మీద కసి, పగ గుండెల నిండా పేరుకుంటోంది. ఆమె మనసును వయసు లొంగదీసుకుంది. దృఢ నిశ్చయంతో మెల్లగా మేడ దిగి పడమటింటి వైపు నడిచింది.

***

రెండుగంటల తరువాత మేడ గది చేరిన సావిత్రి ఆలసటగా మంచంపై కూర్చుంది. ముఖంలో సంతృప్తి గోచరిస్తున్నా, గుండెలో ఒక మూల బాధ, పశ్చాత్తాపం కలుగుతోంది. అప్రయత్నంగా గడియారం వైపు చూసిన ఆమె భయ విహ్వల అయింది. హృదయంలో చేయి పెట్టి దేవినట్ల యింది. ఇంతవరకూ ఈ గడియారమూ, తన బతుకూ ఒకటేననుకొంది. ఇప్పుడూ అన్ని విష యాలోలనూ ఇద్దరికీ సామ్యముంది. కానీ... కానీ. .. తెచ్చిన మూడేళ్ళలోనూ అది ఒక్కసారి కూడా తప్పుడు టైం చూపలేదు. రిపేరీకీ వెళ్ళలేదు. తనూ... ఛీ.. ఎంత పొరపాటు! దీని పవిత్ర మైన టిక్కుటిక్కుమనే శబ్దం ఎక్కువైపోతోంది. ముఖమంతా నోరు చేసుకొని ఎగతాళిగా నవ్వుతు న్నట్లుంది. సావిత్రి కళ్ళు, చెవులూ మూసుకుంది. కానీ ఆ శబ్దం ఆమె గుండెలను బద్దలు కొడుతూ ఎక్కువవుతూనే వుంది.

కళ్ళు తెరిచి పిచ్చిగా దాని వైపు చూసింది. ఫస్టు మార్కులు తెచ్చుకున్న విద్యార్థిని చూసి ఫెయిలైన విద్యార్థికి కలిగే ఈర్ష్య, ద్వేషం ఆమె కళ్ళల్లో కనిపిస్తున్నాయి. అంతే... విసురుగా గోడకు తగిలిన గడియారం తునాతునకలైంది. సావిత్రి ఇల్లు విడిచి విశ్వంలో కలిసిపోయింది.

కిందపడి బద్దలైన గడియారం ఇంకా టిక్కు టిక్కుమంటూనే వుంది. ◆


## తెల్లమచ్చలు



౩౦ గంటలలోనే తెల్లమచ్చలు మార్పుచెందడం ప్రారంభం మరియు సహజమైన శరీరపు రంగులోనికి మారుతుంది. 7 రోజులకు మందు ఉచితం.

## నెరసిన జుట్టు



ఆయుర్వేద వైద్యం ద్వారా పూర్తిగా నెరసిన జుట్టును కూడా మామూలు రంగులోనికి మారుస్తుంది. తెల్లని జుట్టు నల్లగా మారుతుంది. జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. చికిత్స నిమిత్తం వెంటనే వ్రాయండి.

ఒక సీసా: రూ. ౩౫/-, ౩ సీసాలు: రూ. ౯౦/-

పరీక్ష నిమిత్తం మందులు ఉచితం

## గుప్తరోగములు



పురుషుడు లేదా స్త్రీ, ఏ విధమైన గుప్త రోగమైననూ మీకు సోకినదా? శీఘ్రస్కలనం, నరముల బలహీనత, నపుంసకత్వము, బలహీనత, గనేరియా మొ. స్త్రీల కుసుమ వ్యాధులు, నిస్సంతు, బహిష్టు లోపాలు, వెన్ను నొప్పి మొ. చింతించకండి. మా కొత్త పథకంలో పరీక్షించుటకు 7 రోజుల మందు ఉచితం. మీ వ్యాధి వివరాలు పంపండి. త్వరగా నివారణ కొరకు వ్రాసి ప్రయోజనం పొందండి.

**SHANKAR CHIKITSALAYA (T H D )**

**P.O. KATRISARAI (GAYA)**